కర్నూలు | నంద్యాల
వార్త
15 డిసెంబర్ 2025 సోమవారం పేజీలు 4

# మంత్రాలయం విచ్చేసే భక్తులకు.. వసతి సౌకర్యాలు కల్పించాలి

: మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి,

మంత్రాలయంటౌన్, డిసెంబరు 14, ప్రభాతవార్త;

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి జీవ సమాధి అయినటువంటి పుణ్యక్షేత్రానికి, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసే భక్తులకు మెరుగైన వసతి గృహాల సౌకర్యాలు కల్పించాలి,మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పై ప్రదీప్ రెడ్డి కోరారు, అనంతరం ఆదివారం వారు మాట్లాడుతూ శ్రీ మఠం సముదాయాలు భక్తులకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆన్లైన్లో శ్రీ మఠం సముదాయాలు దొరకక భక్తులు అనేక ఇబ్బందులు పడుతూ రోడ్లలో పడుకుంటున్నా రని, అంతేకాకుండా ప్రైవేట్ లాడ్జింగ్ ఆశ్రయించి వేలుకు



వేలుగా లాగుతున్న పట్టించుకునే నాధులు కరువయ్యారని ఇదేనా భక్తులకు సేవ అందించడం అని వారు ప్రశ్నించారు. అంతకుముందు మంత్రాలయం మండల కేంద్రంలో గద్వాల పట్టణానికి చెందిన చింతరేవుల ఆంజనేయ స్వామి పూజారి చక్రపాణి జోషి పద్మావతి వసతి గృహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇదేనా హిందూ ధర్మం భక్తులను అవమానించటమే జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శ్రీమఠం పీఠాధిపతులు స్పందించి భక్తులకు ప్రైవేట్ లార్జులు ఆశ్రయించకుండగా విచ్చేసిన భక్తులకు శ్రీ మఠం సముదాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరారు, మరి శ్రీ మఠం పీఠాధిపతులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి, ఈ కార్యక్రమంలో వైసీపీ మంత్రాలయం మండల అధ్యక్షుడు భీమిరెడ్డి, రవి రెడ్డి, పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన.. మంత్రాలయం..!

: అశేష భక్తుల నడుమ శ్రీ రాఘవేంద్రులు పల్లకి ఉత్సవం



మంత్రాలయంటౌన్, డిసెంబరు 14, ప్రభాతవార్త :

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై నిత్యం వివిధ రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు విచ్చేస్తుంటారు. అందులో భాగంగానే ఆదివారం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై లక్షలాదిమంది వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేశారు. అయితే శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు శ్రీ మఠం అధికారులు,శ్రీ మఠం పీఠాధిపతులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిత్య అన్నదానం నిర్వహించారు. అంతేకాకుండా స్వామివారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండగా స్వామివారి దర్శనం ఏర్పాటు గావించారు. అయితే భక్తులకు సముదాయాలు లక్షలాది మంది రావడంతో సముదాయాలు ఆన్లైన్లో ఉన్నవారికి ఇవ్వడంతో భక్తుల అనేక ఇబ్బందులు పడ్డారు, ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ లవ్ యజమానులు 3000 నుండి 5000 వరకు భక్తుల నుండి వసూలు చేస్తున్న పట్టించుకునే నాధులే లేరని శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై విచ్చేసిన భక్తులు అంటున్నారు. ఇదిలా ఉండగా భక్తులు పవిత్ర తుంగభద్ర నదిలో స్నానలాచరించి లక్షలాది సంఖ్యలు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ మఠం ధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం అశేష భక్తుల నడుమ, ఉదయం నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి పంచామృతాభిషేకం, తులసి అర్చన, అష్టోదకం, సుప్రభాత సేవలతో మొదలై, వేద పండితులు వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు మూల బృందావనానికి నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి ఉత్సవం, స్వర్ణ రథోత్సవం నవరత్నరత్న త్సవం, గజవాహన ఉత్సవం, శ్రీ మఠం పీఠాధిపతుల శ్రీ మూలరాముల ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భక్తులను అశేషంగా అలరించాయి, అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు భక్తులకు ఫలమంత్రాక్షతలిచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, శ్రీమఠం మేనేజర్లు, శ్రీనివాస చారి, వెంకట్‌జోషి, ఐపి నరసింహ మూర్తి, శ్రీపతి, వ్యాసరాజ చారి, అనంత స్వామి, తంబి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా.. మద్యం సిండికేట్..!

- మద్యం సిండికేట్ స్వీకారం చుట్టిన.. కూటమి యువ నాయకులు
- 50 వేలు కొట్టు బెల్ట్ షాపు పట్టు...
- పల్లెల్లో మద్యం ఏరులై పారుతోందా..?
- మద్యం సిండికేట్ మత్తులో ఎక్సైజ్ శాఖ





**ఆదోని నియోజకవర్గం లో పట్టణంలో 42 వార్డులు, 44 గ్రామాలు మద్యం వ్యాపారు సిండికేట్ గా మారి పెద్ద ఎత్తున బెల్ట్ షాపులకు మద్యం సప్లై చేస్తూ, విచ్చలవిడిగా మద్యం దొరికేలా చేసి మందు బాబులను మరింత మద్యానికి అలవాటు పడేలా చేసేందుకు పెద్ద ఎత్తున రూపకల్పన జరిగినట్లు తెలుస్తుంది గత ప్రభుత్వంలో సిండికేట్ వ్యాపారులకు మరియు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే పద్ధతి ఉండేది కాదు అయితే ప్రస్తుతం ఉన్న పార్టీ అధికారంలోకి రాగా పార్టీ నాయకుల మంటూ చెప్పుకుని తిరిగే కొంతమంది నాయకులు మద్యం వ్యాపారస్తులను కలుపుకొని సిండికేట్ గా తయారుచేసి పెద్ద ఎత్తున బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ చుట్టుపక్క పరిసరాలలో ఉన్న పల్లెలలో ఎప్పుడు లేని విధంగా మద్యం నిలువలు ఉంచి పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది ఒక్కొక్క బాటిల్ పై 50 రూపాయలు చొప్పున అధికంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్న వారి ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు**

ఆదోని క్రైం,డిశంబరు,14 ప్రభాతవార్త :

అసలే పంటలు సరిగా లేక అస్తవ్యస్తంగా మారిన రైతుల పరిస్థితిని కూడా దృష్టిలో పెట్టుకోకుండా మద్యం తాగడానికి బానిసలు చేసేలా ఈ మద్యం సిండికేట్ పనిచేస్తుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదంటున్నారు . ఇదే కాకుండా అడ్డదారిలో అక్రమంగా నాసిరకం మద్యాన్ని తెప్పించి వాటితో వీటిని కలిపి పెద్ద ఎత్తున డబ్బు సంపాదనకు తెర తీసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు ఇది తెలియని చాలా మంది మద్యం ప్రియులు నాసిరకము మద్యం తాగి అనారోగ్యానికి గురవుతున్నారు ఇదంతా అధికార పార్టీకి చెందిన ఒక యువ నాయకుడు కనుసందుల్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది ఇలా ప్రజల బానిసత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి రక్తం తాగినట్లు వారు సొమ్ముని సొమ్ము చేసుకుని దానధర్మాలు చేస్తున్నాను అంటూ పబ్లిసిటీలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని రాజకీయ ప్రముఖులు చర్చించుకుంటూ అధికారులు కూడా లంచాలకు అలవాటు పడి చూసి చూడనట్లు కొంతమంది నడుచుకోవడం సిగ్గుచేటు అంటూ ఇప్పటికైనా పై స్థాయి అధికారులు కలుగ చేసుకొనే ఈ సిండికేట్ ఆపకపోతే పెద్ద ఎత్తున నాసిరకం మద్యం సరఫరనా లేక వైన్ షాపులు నుంచి సరఫరా అనేది అర్థం కాక ప్రజలు తాగితే దొంగ చాటున చేస్తున్న ఈ నకిలీ మద్యం కొనుగోలు వల్ల ప్రభుత్వం భారీగానే నష్టపోతుందని ప్రజలు వాపోతున్నారు.

## శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి విశేష పూజలు..!

: ఆలయ ఈవో యం.రామక్రిష్ణ

నంద్యాల డిసెంబర్ 14. ప్రభాతవార్తప్రతినిధి:

పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.



# మట్కా.. సారా.. తగ్గేదెలా..!

: కేసులు,గీసులు జాంతానై రాయడం.. మానేది లేదు

: సారా అమ్మకాలు వదిలేది లేదు



ప్యాపిలి డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మానవ జీవితాలను దుర్వాసనాలు సర్వనాశనం చేస్తున్నాయి. మట్కా, జూదం, మద్యపానం, వంటి దుర్వాసనల బారిన పడి భవిష్యత్తును చేతులారా బుగ్గి పాలు చేసుకుంటున్నారు. దుర్వాసనలకు బానిసలుగా మారి కొంతమంది ఆర్థికంగా చితికిపోయి వీధి పాలవుతున్నారు. అయితే మట్కా, పేకాట, సారా తయారీదారులు, అమ్మకం దారులు మాత్రం అనతికాలంలోనే కోట్లకు అధిపతులుగా మారి సమాజాన్ని శాసిస్తున్నారు. ప్యాపిలి పట్టణంలో చెలరేగిపోతున్న మట్కా, సారాయి విక్రేతలపై ప్రభాతవార్త కథనం. ప్యాపిలి పట్టణంతో పాటు గ్రామాలలో కూడ మట్కా మహమ్మారి విజృంభిస్తోంది. పోలీసులు ఎన్ని కేసులు పెట్టిన మట్కా రాయడం తగ్గేదే లేదని మట్కా రాయులు చెలరేగిపోతున్నారు.. ఎవరి జీవితాలు నాశనమైనా మాకేంటి మేము సొమ్ము చేసుకోవడానికి ఉన్నామనే రీతిలో మట్కాను నిర్వహిస్తున్నారనే వాదనలు ఉన్నాయి. ఓపెన్, క్లోజ్ పేర్లతో నంబర్ల ఆటను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకొని మట్కాను నిర్వహిస్తున్న వారు క్రమేపి డాన్ గా మారి ఆర్థికంగా బలపడుతున్నారు. ఆడుతున్న వారు బీకార్లుగా మారుతుంటే నిర్వాహకులు మాత్రం ధనవంతులుగా మారి పోతున్నారు. మహిళలు కాయకష్టం చేసి తెచ్చుకున్న డబ్బులను సైతం మట్కా డాన్లకు అప్పగిస్తున్నారు. మట్కా మహమ్మారి కథ ఇలా ఉంటే నాటుసారా విక్రయాలు కూడ అదే స్థాయిలో జరుగుతున్నాయి. తాగడానికి నీళ్ల లేని గ్రామాలు ఉన్నాయేమో కానీ నాటుసారా, బెల్టుషాపులు లేని పల్లె లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతి పల్లెలో రెండుకు తక్కువ కాకుండ నడిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పల్లెసీమలలో నాటుసారా ఏరులై పారుతోందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని తండాలు నాటుసారా తయారీకి కేరాఫ్ అడ్రస్ గా మారాయి. ఇతర ప్రాంతాలకు నాటుసారా సరఫరా చేసే ప్రాంతాలుగా గుర్తింపు పొందడం సిగ్గుచేటు. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి గ్రామాల్లో బెల్టు షాపులను ప్రోత్స హిస్తున్నారు. చివరకు డిపాజిట్ చెల్లించి బెల్టుషాపు పెట్టుకోవడానికి పోటీలు పడుతున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మట్కా, నాటుసారా, అక్రమ మద్యంను నివారించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం నిర్వాహకుల నుండి మామూళ్ల రూపంలో దండుకుని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాసులు కురిపించే కల్పవృక్షాలుగా మారడం శోచనీయం. అడపాదడపా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారనే అపవాదులు ఉన్నాయి. మట్కా..సారా..తగ్గేదెలా.. కేసులు,గీసులు జాంతానై.. మట్కా రాయడం మానేది లేదు.. సారా అమ్మకాలు వదిలేది లేదనే విధంగా రెచ్చిపోతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోని, మట్కా బెల్టు షాపులు లేకుండ చూడాలని కోరారు.

# జిల్లాకు..స్వర్ణయుగం..!



: జొన్నగిరిలో 6.8 టన్నుల బంగారం గుర్తింపు

: ప్రారంభమైన గనుల తవ్వకాలు

: లక్ష్యంగా పెట్టుకున్న జియో మైసూర్ సంస్థలు

**కర్నూలు డిసెంబర్ 14,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశంలో బంగారానికి భారీ డిమాండ్ ఉంది. ధర పైపైకి దూసుకుపోతున్నా మన వాళ్ల మాత్రం బంగారాన్ని కొనడంలో వెనుకడుగు వేయడం లేదు. ప్రస్తుతం మన దేశంలో 10 గ్రాముల బంగారం ధర లక్ష రూపాయలు పైనే ఉంది. సామాన్యులు, మధ్య తరగతి వారికి పుత్తడి అందని ద్రాక్షగా మారుతోంది. మరి ఈ పరిస్థితిలో మార్పు రాదా..ధర తగ్గదా అంటే వస్తుంది అంటున్నారు. అందుకు కారణం మన దగ్గరే బంగారాన్ని వెలికి తీసే పనులు మొదలు కావడం. దీంతో భవి ష్యత్తులో బంగారం ధర తగ్గవచ్చని ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో బంగారం వెలికి తీసే పనులు మొదలైన సంగతి తెలిసిందే. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి ప్రాంతంల బంగారం మెరుపుతో ధగ ధగ మెరిసిపోతుంది. జిల్లాలోని పగిడిరాయి, జొన్నగిరి ప్రాంతాల మధ్య బంగారు నిక్షేపాలు ఉన్నాయనే అనుమానంతో.. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పసిడి కోసం పరిశోధనలు జరిగాయి. ఆఖరికి కొన్నేళ్ల క్రితం ఈ ప్రాంతాల్లో బంగారం నిక్షేపాలు ఉన్నట్లు జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండి యా (జీఎస్ఐ) నిర్ధారిం చింది. దీంతో జొన్నగిరి పగిడిరాయి గ్రామాల పరి సర ప్రాంతాల్లో సుమారు 1,477.24 ఎకరాల్లో తవ్వకాలు జరిపేందుకు.. జియో మైసూర్ అనే కంపెనీ ప్రభుత్వం నుంచి అను మతులు పొందింది. తవ్వ కాలు కూడా ప్రారంభిం చింది. ఈ ప్రాంతంలో టన్ను మట్టిని తవ్వి తీస్తే.. 1.5 గ్రాముల2 గ్రాముల వరకు పసిడి ఉత్పత్తి అవుతుంది. అయితే టన్ను మట్టి నుంచి ఈ రెండు గ్రాముల బంగారం వెలికి తీసేందుకు గాను.. సుమారు 5 వేల వరకు ఖర్చవుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇలా వెయ్యి టన్నుల మట్టికి సుమారు 700 గ్రాముల బంగారం వెలికి తీయడం సాధ్యం అవుతుందని ఇక్కడ తవ్వకాలు జరుపుతోన్న సంస్థ యాజమాన్యం చెబుతోంది.జియో మైసూర్ సంస్థ.. రానున్న పది సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతంలో సుమారు 6 వేల టన్నుల బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ప్రతి రోజు 1000 టన్నుల ఖనిజాన్ని శుద్ధి చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కోటి టన్నుల ఖనిజ నిల్వలు ఉన్నట్లు జియో మైసూర్ సంస్థ అంచనా వేస్తోంది. మరీ ముఖ్యంగా తూర్పు బ్లాక్‌లో భూమి అడుగున 180 మీటర్ల లోతులో.. 6.8 టన్నుల పసిడి ఖనిజం ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం 4 లక్షల టన్నుల ఖనిజాన్ని వెలికితీసి.. దీనిలో సుమారు 3 లక్షల టన్నులను శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం కంపెనీ నిర్వాహకులు అధునాతన యంత్రాలను తెప్పించుకుని.. పనులు చేపడుతున్నారు.

# అభివృద్ధి కోసమే.. కష్టపడుతున్నా..!



: రాష్ట్ర మంత్రి టీజీ భరత్..

కర్నూలు హాస్పిటల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అభివృద్ధి కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఆదివారం నగరంలోని మోర్య ఇన్‌లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, వార్డు, బూత్ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని నూతన కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. పార్టీ క్యాడర్ మొత్తం నిరంతరం కష్టపడి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల్లో మంచి పేరున్న నాయకులకు అవకాశాలు వాటంతటవే వస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో సర్వేలు చేసే టికెట్లు కేటాయిస్తామన్నారు. గతంలో తనకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే విషయంలో సర్వేలు చేసి ప్రజల్లో మంచి పేరు ఉన్నందుకే టికెట్ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారని, మంత్రిగా సీఎం చంద్రబాబు నాయుడు అవకాశం...

• వివరాలు 2లో

# భారం..మోయలేం..!

- సచివాలయ ఉద్యోగులపై తీవ్ర పని ఒత్తిడి
- ఏకంగా 14 సర్వేలు నిర్వహించాల్సిన పరిస్థితి
- తాజాగా ఓటర్ మ్యాపింగ్ మరింత భారం
- ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్నామని ఉద్యోగుల ఆవేదన
- సచివాలయాల్లో వేధిస్తున్న సిబ్బంది కొరత




**ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులపై మోయలేని భారం మోపుతోంది. పది మంది చేసే పని ఒకరితో చేయిస్తూ తీవ్ర వేదనకు గురి చేస్తోంది. సచివాలయ ఉద్యోగులు ఏకంగా 14 రకాల సర్వేలు నిర్వహిస్తున్నారు. మరోవైపు క్లిష్టమైన కీలకమైన బీఎల్ఓలు గానూ వ్యవహరిస్తున్నారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించి త్వరలో చెప్పనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ బాధ్యతలను అప్పగించి మరింత భారం మోపుతున్నారు. వివరాల్లోకి వెళితే..**

హోలహర్వి, డిసెంబరు 14, ప్రభాతవార్త;

ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. ఇందులో ఆలూరు, హోలహర్వి, ఆస్పరి, దేవనకొండ, చిప్పగిరి మండలాలు ఉన్నాయి. ఈ ఆరు మండలాల్లో మొత్తం 98 సచివాలయాలు ఉన్నాయి. ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని సచివాలయాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. అయితే ప్రభుత్వం ఏకంగా 14 సర్వేలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.

**- సర్వేలు ఇలా..** : సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాల్సి వస్తుంది. ఇలా ఏకంగా 14 సర్వేలతో పాటు బీఎల్ఓలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సర్వేల విషయానికి వస్తే పీ-4, వర్క్ ఫ్రం హోమ్, అప్ డేట్ ఈకేవైసీ, హౌస్ హోల్డ్ డేటా, అప్‌డేట్ మొబైల్ సర్వే, ఫ్యామిలీ మైగ్రేన్, ఇతర శాకల ఈకేవైసీ, వాట్సాప్ మిత్ర, కౌశలం సర్వే, హౌస్ హోల్డ్ ఎడిట్ సర్వే, రైస్ కార్డు పంపిణీ, డోర్ టూ డోర్‌ప్రచారం వెరిఫికేషన్ చేస్తున్నారు.

**- బీఎల్‌వోల బాధ్యతలు :** సచివాలయ ఉద్యోగులు సర్వేలతో పాటు బీఎల్‌వోల విధులు నిర్వహిస్తున్నారు. ఓటర్ చేర్పునకు ఫారం-6 ఓటర్ తొలగింపునకు ఫారం-7 వివరాలు మార్పు, చేర్పులకు ఫారం-8 స్వీకరణ, నిరంతర ప్రక్రియ. త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టనున్న నేపథ్యంలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ కూడా వారికి అప్పగించారు.

**- బాధను బయటకు చెప్పుకోలేక...**

సర్వేలతో పాటు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహించేక్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని, ఆ బాధను కూడా బయటకు చెప్పుకోలేక దుర్భర స్థితిలో ఉన్నామని పలువురు సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు. సమస్యలను, ఇబ్బందులకు బయటకు చెబితే శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆందోళన వారిలో కనిపిస్తుంది.

**- బహుమానంగా షోకాజ్ నోటీసులు..**

ఓటర్ మ్యాపింగ్ శాతం తగ్గితే సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులను బహుమతిగా అందుకుంటారు. ఒకవైపు రెగ్యులర్ సర్వేలు నిర్వహిస్తూ మరోవైపు ఇంటింటికి వెళ్ల ఓటర్ మ్యాపింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సచివాలయ ఉద్యోగులు ఎంతలా పని ఒత్తిడికి గురవుతున్నారనే విషయాన్ని ఉన్నతాధికారులు పట్టించుకోక పోగా షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారంటూ సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు.

# ఐఎంఏ సహకారంతో ఉచిత వైద్యసేవలు.. హర్షణీయం

– మంత్రి ఎన్ ఎండి ఫరూక్

నంద్యాల, డిసెంబరు 14, ప్రభాతవార్త:

ఐఎంఏ సహకారంతో ఉచిత వైద్యశిబిరాల ఏర్పాటు హర్షణీయమని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం ఫరూక్ నగర్ వద్ద ఆదివారం ఐఎంఏ నంద్యాల శాంతి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈఉచిత వైద్యశిబిరాన్ని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈసందర ్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని పేద ప్రజలకు ఇటువంటి వైద్యసేవలు అందించడం ఎంతో ముదావహమన్నారు. అలాగే నంద్యాల పట్టణం పేదల కాలనీల్లో కూడ ఐఎంఏ వారు ఇటువంటి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. మంత్రి ఫరూక్ సూచించారు. ఐఎంఏ నంద్యాల కార్యదర్శి ప్రముఖ అర్థోఫెడిక్‌సర్జన్ డా.మహమ్మద్ రఫీ, డా.మధుసూధన్‌రెడ్డిలు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ సహకారం మరింత ఉత్సాహం ఇచ్చిందని ప్రజల ఆరోగ్యంపై ఆయన చూపిస్తున్న అసక్తి, సేవా భావం ఈకార్యక్రమ విజయానికి మరింత బలం చేకూర్చిందన్నారు. ఈశిబిరంలో కర్నూలు డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, ఐఎంఏ అధ్యక్షులు డా.శ్రీనివాసులు, సీనియర్ వైద్యులు డా.గెలివిసహదేవుడుతో పాటు శాంతిరాం సూపర్ స్పెషాలిటి వైద్యులు డా.పవన్‌కుమార్‌రెడ్డి, కార్డియాలజిస్టు డా.రాజేష్‌రెడ్డి, ఎండో క్రైనాలజిస్టు అర్షియా సుల్తానా, నెఫ్రాలజిస్టు జాకీర్ హుశేన్, అర్థోఫెడిక్ సర్జన్ డా.ఫణీంద్ర, ఇంటెన్సినిస్ట్ డా.వశీం హసన్ రాజా, ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలో నిర్వహించి ఉచిత మెగా వైద్యశిబిరం అత్యంత విజయవంతంగా ముగిసిందని నిరా ్వహకులు తెలిపారు. ఈశిబిరంలో సుమారు 1000 మందికి పైగా ప్రజలు వివిధ వైద్య విభాగాలకు చెందిన ఉచిత వైద్యసేవలను వినియోగించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

# ప్రపంచంలో దేవదూత దైవాంశ సంభూతుడు కాకుండా ఏకంగా దేవుడే జన్మించిన పుణ్యభూమి..!

**– ఇంటి గడపలోపలే కులం, బయట హిందువులం – హిందూ ధర్మం కోసం ప్రతిఒక్కరు నడుం బిగించాలి – పంచాంశాల అమలుతోనే ధర్మరక్షణ సాధ్యం – శ్రీశ్రీశ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామిజీ**





**బేతంచెర్ల, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
ప్రపంచంలో దైవాంశ సంభూతుడు దేవదూతలు పుట్టిన దేశాలు ఉన్నాయి కానీ ఏకంగా దేవుడే జన్మించిన పుణ్యభూమి భరత భూమి అని వేదాంత గీత శివం ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామిజీ, ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్‌కుమార్ అన్నారు. ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా అశేష జనవాహిని మధ్య విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ముందుగా ముఖ్య అతిథులు సభ అధ్యక్షులు జ్యోతిప్రజల్వన చేశారు. అనంతరం శ్రీశ్రీశ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామిజీ మాట్లాడుతూ భారత దేశం దేవతలకు పుట్టినిల్లు వంటిందని ఇది ఎంతో పుణ్యభూమి అన్నారు. హిందూత్వం అనేది కులాలకు అతీతమైందని గడప లోపల మాత్రమే కులమని బయట హిందువులమన్న మాట ప్రతిఒక్కరు గుర్తెరగాలన్నారు. పలువురు కులాల పేరుతో కొందరిని పక్కన పెట్టడం వల్లే వారు పవిత్రమైన హిందూత్వాన్ని వదలివెళ్లడం జరుగుతుందన్నారు. కేవలం వారు వారు చేసే వృత్తుల వల్ల కులాలు వచ్చాయన్న విషయాన్ని పలువురు స్వామిజీలు, గురూజీలు సాక్షాత్తు శ్రీకృష్ణుడు సైతం చెప్పడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరిని సమానంగా గౌరవించడమే హిందూ ధర్మమని ఆయన అన్నారు. భారత రత్న అవార్డు పొందిన మదన మోహన్ మాలవియ కాశీలో హిందూ యూనివర్శిటిని స్థాపించారని ఆయన చనిపోయేటప్పుడు కాశీ బయట తనకు అంత్య క్రియలు నిర్వహించాలని చెప్పడం జరిగిందన్నారు. అందరు హిందువులు కాశీలో అంత్యక్రియలు జరగాలని కోరుకుంటే మాలవియ మాత్రం కాశీనగరం బయట అంత్యక్రియలు నిర్వహించాలన్న దాంట్లో కాశీలో అంత్యక్రియలు నిర్వహిస్తే పునర్జమ్మ ఉండదని బయట నిర్వహిస్తే మరోజన్మ ఉంటుందని అది భారతదేశంలోనే జన్మించవచ్చనే ఆయన ఉద్దేశంగా చెప్పడం జరిగిందన్నారు. ఇంత గొప్ప పుణ్యభూమి ఎంతోమంది ఋషులు, మహాఋషులు దేవతలు జన్మించి నడియాడిన దేశంలో ధర్మం కోసం ప్రతిఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ దక్షిణమధ్య ప్రచారక్ భరత్‌కుమార్ మాట్లాడుతూ 1975 దసరా రోజు ఆర్ఎస్ఎస్ పురుడు పోసుకోవడం జరిగిందని నాటి నుండి ధర్మం కోసం ఎన్నో త్యాగాలను చేయడం జరిగిందన్నారు. చైనాతో యుద్ధం జరిగే సమయంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు వేలాది మంది సైనికులకు రక్తం దానం చేసిన సైనికులు ఆర్ఎస్ఎస్ వారేనని అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించే చిన్న చిన్న ఆటలు, కార్యక్రమాలు ద్వారా దేశం పట్ల అసక్తి పెరుగుతుందన్నారు. త్యాగానికి నిదర్శనంగా నిలుస్తారన్నారు. ఎంతోమంది ఆదర్శమూర్తులను స్ఫూర్తిగా తీసుకొని ధర్మం కోసం ప్రతిఒక్కరు పోరాటాలను ఆర్ఎస్ఎస్ ఎన్నోసార్లు ఒడుదుడుకులు ఎదుర్కొంటూ నిషేధానికి గురై నేడు శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుందన్నారు. ధర్మాన్ని కాపాడుకునేందుకు కుటుంబ సమరత త్యాగం వంటి ఐదు అంశాలను అమలుచేయడంతో ధర్మరక్షణ సాధ్యమవుతుందని సూచించారు. ప్రతిఒక్కరు దీని పట్ల అసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన సమితి ప్రతినిధులను అభినందించారు. భరతమాత అడ్డ బేతంచెర్ల గడ్డ అని కార్యక్రమానికి విచ్చేసిన జనాన్ని ఉద్దేశించి ఉదా ఘటించారు. ఈకార్యక్రమంలో మారుతి కృష్ణశర్మ, కార్యనిర్వాహణ సమితి అధ్యక్షుడు గౌరి వుశేన్‌రెడ్డి, మహిళా ప్రతినిధి లక్ష్మికాంతమ్మ, అయ్యప్పస్వామి మాలధారులు, బిజెపి, విహెచ్‌పి, ఇతర హిందూ ధార్మిక సంఘాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధి కోసమే.. కష్టపడుతున్నా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నమ్మకానికి తగ్గట్టుగా కష్టపడుతున్నట్లు టీజీ భరత్ చెప్పారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే.. ప్రతి వార్డులో ప్రధానమైన 3 సమస్యలు గుర్తించి ముందుగా వాటిని పరిష్కరించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. గూడెం కొట్టాల వాసులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు పట్టాలిచ్చినట్లు మంత్రి టీజీ భరత్ గుర్తు చేశారు. ఏ,బీ,సీ క్యాంపు క్వార్టర్లలో కూడా అభివృద్ధి చేసేందుకే తాను ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్కడ హైకోర్టు బెంచ్, కలెక్టరేట్ కార్యాలయం నిర్మిస్తామన్నారు. అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక అనవసరంగా తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తప్పుడు వార్తలు రాసే వారిపై న్యాయపరంగా ముందుకు వెళతామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రతి ఒక్కరూ ప్రజలకు చేరవేయాలని క్యాడర్‌కు చెప్పారు. సోషల్ మీడియాను వాడుకోవాలని ఆయన కోరారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌లా డెవలప్ చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు భారీగా వస్తాయన్నారు. తమ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే టాప్‌లో ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ నాయకుడు అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతున్నారని.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలన్నారు. ప్రజలు సరైన తీర్పు ఇచ్చినప్పటికీ వారి వైఖరి మారడంలేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు జగదీష్ గుప్త, సంతోష్, సంజీవలక్ష్మి, కాణిపాకం ఆలయ బోర్డు మెంబర్ రాజ్యలక్ష్మి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, మార్కెట్ యార్డు డైరెక్టర్ మారుతీశర్మ, కార్పొరేటర్లు జకియా అక్సారీ, పరమేష్, విజయ కుమారి, ఫరాజ్ ఖాన్, పద్మలతా రెడ్డి, ఖాదర్ బాషా, క్రాంతి, తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడు అబ్బాస్, నాయకులు హమీద్ బాషా, సుంకన్న, శేషు యాదవ్, రామాంజనేయులు, ఉట్ల రమేష్ బాబు, మోహన్, తిమ్మా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ లో త్వరలో రిటైర్డ్ అధికారికి వైసిపి పగ్గాలు...!?

**: పార్టీ నుంచి పిలుపు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న అటవీశాఖ రిటైర్డ్ అధికారి**

**ఆత్మకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
అతి త్వరలో అటవీ శాఖలో రిటైర్డ్ అవుతున్న ఓ ఉద్యోగి వైసిపి పార్టీ పగ్గాలు చేపడుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం ఆ అధికారి సుదీర్ఘకాలంగా ఎన్నో సంవత్సరాలుగా అటవీ శాఖలో విధులు నిర్వహించే మరోసారి రాజకీయంలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం ప్రస్తుతం వైసిపి పార్టీ రాష్ట్ర రాజకీయాలలో మేధావులు విద్యావంతులు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు ఎంతోమంది పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా ముందుకు వెళ్తున్నారు ఆత్మకూరు పట్టణానికి చెందిన అటవీశాఖ అధికారి వైసీపీ పగ్గాలు చేపడితే మైనార్టీ సామాజిక వర్గాలంతా ఆ అధికారి వైపే మొగ్గు చూపే విధంగా మైనార్టీ సామాజిక వర్గాలలో జోరుగా చర్చ నీ అంశాలు కొనసాగుతున్నాయి సంవత్సరాల సేవ అటవీశాఖ లో పనిచేస్తున్న అదికారి త్వరలో రిటైర్డ్ కాబోతున్న సందర్భంగా వైసీపీ నేతల పిలుపు అందడంతో అందరినీ ఆకట్టుకుంది. ఇతను స్థానిక అపర మేధావి, ఆత్మకూరుకు చెందినవాడు, రాజకీయ, సామాజిక, సాంఘిక, సంక్షేమం, కోరే వ్యక్తి అని శ్రీశైలం నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్న ఘనత ఈ అధికారికి వైసీపీ సీటు ఇవ్వడం మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో మంగళకర శుభ పరిణామంగా పలువురు నాయకులు, పెద్దలు, ఆ అధికారులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆత్మకూరు పట్టణంలో వాడి వేడిగా వైసిపి చర్చ సాగుతోంది.

## మహిళా ఉపాధ్యాయులకు టీషర్టుల పంపిణి

**– ఎంఈవో వీర రాఘవయ్య**



**రుద్రవరం, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
డివిజన్‌స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన మహిళా ఉపాధ్యాయులకు టీ షర్టులు పంపిణీ చేసినట్లు ఎంఈవో వీర రాఘవయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల స్థాయి మహిళాల ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లోపాల్గొని డివిజన్‌స్థాయికి ఎంపికైన మహిళా ఉపాధ్యాయులకు టీ షర్టులు పంపిణి చేయడం జరిగిందన్నారు. రుద్రవరం మండల మహిళా ఉపాధ్యాయుని క్రీడాకారులు డివిజన్‌స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరారు. ఈకార్యక్రమంలో రుద్రవరం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, మండల వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మరాజు, దాసు, శ్రీనివాసులు, రజియా సుల్తానా, ప్రతాప్, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యలపై వినతుల స్వీకరణ

**– తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్**

**రుద్రవరం, డిసెంబర్ 14, ప్రభాతవార్తః**



మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిసోమవారం తహశీల్దార్ కారా ్యలయంలో ప్రజా సమస్యల వినతుల స్వీకరణ పట్టడం జరుతుందని తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చేవారు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు తమ ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. ఫిర్యాదులు ఇచ్చిన ప్రజలకు వారి సమస్యను పరిష్కరించడానికి చొరవచూపి రసీదులు కూడ ఇస్తామన్నారు. ప్రజలందరు నంద్యాలకు వెళ్లవలసిన అవసరం లేదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ప్రజలందరికి మరోమారు తెలియజేస్తున్నామన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**



స్టాంటన్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు కర్నూలు, డిసెంబర్ 14, 2025: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని, కర్నూలు మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో స్థానిక స్టాంటన్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఈరోజు (డిసెంబర్ 14) మధ్యాహ్నం 12.00 నుండి 1.00 గంట వరకు ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అత్యంత భక్తిశ్రద్ధలతో కొవ్వొత్తులను వెలిగించారు (క్యాండీ లైటింగ్ సర్వీస్). అనంతరం క్రిస్మస్ ఆనందానికి మరియు స్ఫూర్తికి ప్రతీకగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ యొక్క నిజమైన అర్థాన్ని ప్రతిబింబించేలా ప్రేమ, శాంతి, ఐకమత్యం మరియు సోదరభావ సందేశాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ అందరికీ మానవత్వం, ఐకమత్యం మరియు సమాజ సేవను గుర్తుచేస్తుందని అన్నారు. సమాజంలో బంధాలను బలోపేతం చేయడానికి మరియు సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా: .. డాక్టర్ జి. కరుణ సాగర్ (సీనియర్ పాస్టర్) .. ఎస్. విలియం స్టాంటన్ (పాస్టర్) .. సంజీవ్ క్రిస్టోఫర్ (పాస్టర్) .. యు. కృపదానం (ఛైర్మన్) మెడికవర్ హాస్పిటల్స్ నుండి: .. డాక్టర్ సృజన (కన్సల్టెంట్ రుమటాలజిస్ట్) .. శ్రీ మహేశ్వర్ రెడ్డి (క్లస్టర్ హెడ్) మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ టి.డి.పి నాయకుడు మృతి

**క్రిష్ణగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
మండల పరిదిలోని చిట్యాల గ్రామానికి చెందిన సీనియర్ టి.డి.పి నాయకుడు ఆర్.ఇ గుండాలయ్యగౌడు(64) అనారోగ్యంతో ఆదివారం రోజు మృతి చెందినాడు. ఈయన గ్రామంలో సర్పంచుగా పనిచేసినాడు. మండలంలో చురకైన నాయకుడిగా తెలుగుదేశం పార్టికి కృషి చేసినాడు. పార్టికి చేసిన సేవలు అభినందనీయం అని మండల టి.డి.పి నాయకులు అన్నారు. చిట్యాల గ్రామాభివృద్ధికి కృషి చేసినాడన్నారు.

## మానవ జీవితానికి క్రీడలు చాలా అవసరం

**– రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్**

**ఆదోనిలీగల్, డిసెంబరు 14, ప్రభాతవార్త;**
మానవ జీవితానికి క్రీడలు చాలా అవసరమని, అవి శరీర సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడతాయని కతోలిక మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్ అన్నారు. ఈనెల 19న మండిగిరిలో ఉన్న బాలయేసు చర్చిలో జరగనున్న సపోజ్ క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సెయింట్ జోసెఫ్ పాఠశాల మైదానంలో విద్యార్థులకు, పెద్దలకు ఆటలు, పోటీలు నిర్వహించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా దోహద పడతాయన్నారు. రన్నింగ్, సైకిల్ రేస్, ఇతరత్రా పోటీలు న్విహించారు. గెలుపొందిన వారికి ఈనెల 19న సెమీక్రిస్మస్ రోజున బహుమతులు అందజేస్తామన్నారు. ఈ వేడుకలకు కర్నూలు కతోలిక పీఠాధిపతులు డా.ఘన గోరంట్ల జ్వాన్నేసు హాజరుకావొచ్చని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రశాంత్‌కు ప్రజల మధ్యలో కన్నీటి వీడ్కోలు

**: ఆత్మకూర్ టౌన్ సీఐ కన్నీటి నివాళి : రోడ్డు ప్రమాద మృతుడికి గౌరవం.అవయవదానంపై**

**అభినంద : ప్రశాంత్ కుటుంబం దేశానికే ఆదర్శం సీఐ రాము ప్రశం**

**ఆత్మకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**



పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన యువకుడు ప్రశాంత్ పార్థివ దేహానికి ఆదివారం తోటగేరిలో ఆత్మకూర్ టౌన్ సీఐ రాము నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ చేసిన వ్యాఖ్యలు, యువకుడి తల్లిదండ్రులు తీసుకున్న అవయవదాన నిర్ణయంపై ఆయన చూపిన గౌరవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని అన్నారు ఈనెల 12వ తేదీ పాములపాడు మండలం, భానుముక్కల టర్నింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రశాంత్ తలకు తీవ్ర గాయాలై, చికిత్స ఫలించక మృతి చెందాడు. ఈ దురదృష్టకర సంఘటనపై సీఐ రాము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడిని కోల్పోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా ప్రశాంత్ మరణం కుటుంబానికి తీరని లోటు." అని ఆవేదన వ్యక్తం చేశారు. గొప్ప మనసు చాటుకున్న తల్లిదండ్రులు కుమారుడి మరణంతో దుఃఖంలో మునిగి ఉన్నప్పటికీ, ప్రశాంత్ తల్లిదండ్రులు తీసుకున్న అవయవదాన నిర్ణయాన్ని సీఐ రాము అత్యంత గొప్ప విషయంగా అభివర్ణించారు. "ఇంతటి దుఃఖంలోనూ, తమ కుమారుడి అవయవాలను దానం చేయడానికి ప్రశాంత్ తల్లిదండ్రులు ముందుకు రావడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి విషయంలో అవయవ దానానికి ఎవరూ ముందుకు రాని తరుణంలో... ప్రశాంత్ కుటుంబం తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయం ఈ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది." అని సీఐ రాము ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం యొక్క ఆవశ్యకతను గుర్తించాలని, ప్రశాంత్ కుటుంబం చూపిన దాతృత్వాన్ని ఇతరులు స్ఫూర్తిగా తీసుకోవాలని సీఐ రాము ప్రజలకు పిలుపునిచ్చారు. వారి నిర్ణయానికి పోలీసులు తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రశాంత్ మృతదేహాన్ని భారీ ర్యాలీగా పట్టణంలో తీసుకొని రావడం యువత రోడ్డు ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు చివరిసారిగా ప్రశాంత్ కు కన్నీటి వీడ్కోలు పలికేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.

## వాల్మీకి-బోయ ఐక్యతకు గుజ్జుల పిలుపు

**నందికొట్కూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త :**



వాల్మీకి-బోయ ఐక్యతకు గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు పిలుపు నిచ్చారు. వాల్మీకి-బోయ జాతి హాక్కుల సాధన సమగ్ర అభివృద్ధి, భవిషత్ కార్యాచరణకు బలమైన దిశానిర్దేశం చేస్తూ అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్ మ్కి బోయ సంఘాల ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన మహర్షి వాల్మీకి-బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు మాట్లాడుతు వాల్మీకి బోయ సమాజ సంక్షేమానికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఐక్యతే మన బలం సంఘటితంగా ముందుకు సాగితేనే హాక్కులు సాధ్యం అవుతాయని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం పార్లమెంట్‌లో నంద్యాల ఎం.పి.బైరెడ్డి శబరి వాల్మీకుల సమస్యను లేవనెత్తినందుకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల, నియోజకవర్గాల నుండి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

**వెలుగోడు, డిసెంబరు 14, ప్రభాతవార్త :**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో చదువులు నేర్పిన ఉపాధ్యాయులను స్తానిక సెంటర్ నుండి పాఠశాల వరకు మేళాతాళాలతో భాణాసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఉన్న సరస్వతిదేవి, జ్యోతిరరావు పూలే, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలలో విద్యా బుద్దులు నేర్పి అమరులైన ఉపాధ్యాయులకు, తమతో పాటు చదువుకొని మృతి చెందిన విద్యార్థులకు ఆత ్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు శివకుమార్, మక్బుల్‌బాష, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మొయిద్దీన్, శ్రీనివాసాచారి మాట్లాడుతు తల్లిదం డ్రులను గౌరవించాలని, వారికి సేవలంధించాలన్నారు. ఎక్కడెక్కడో ఉద్యోగాలలో, వ్యాపారాలలో స్థిరపడిన పూర్వపు అందరు చాల ఏళ్ళ అనంతరం ఒక చోట కలుసుకోవడంతో వారు అనందంగా ఒకరినోకరు అలింగనం చేసుకొని యోగ క్షేమాలు తెలసుకుంటు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎన్.రమణ, ఎస్,మాబాష, వై.సురేష్, రవి, శంకరాచారి, వెంకటకృష్ణ, నీరజ, శాంతి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి..!

**నందికొట్కూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త :**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలకు వ్యతిరేక పోరాటాలకు సిద్దం చేసుకునేందుకు విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభల్లో చర్చించి భవిషత్ కార్యాచరణ కార్మికులను, ఉద్యోగులను ఐక్యం చేయడం జరుగుతుందని సిఐటియూ రాష్ట్ర ప్రధాన ఉమా మహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు యేసు రత్నం, నాగరాజు, పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం స్తానిక జైకిసాన్ పర్కులో కార్మికులతో కలిసి ఛలో విశాఖపట్టణం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో కారీమకులను నయ బానిసలుగా చేసే విధానాలను అమలు చేస్తోందని వారు విమర్శించారు. ప్రధానంగా బ్రిటిష్ కాలం నుండి ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేసి కార్మికులను నయా బానిసలుగా చేసిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 31 నుంచి జరిగే మమాసభలను విజయ వంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కర్యక్రమంలో సిఐటియు నాయకులు ఉస్మాన్‌బాష, పరమేష్, నాగేవ్వరరావు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి..

**: పోస్టల్ సిబ్బంది పిలుపు**

**ఆలూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:**



రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అంటూ పోస్టల్ సిబ్బంది పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక ప్రభుత్వ వసతి గృహం నందు ఆలూరు, ఆదోని, పత్తికొండ, డివిజన్ పోస్టల్ ఉద్యోగులు సంయుక్తంగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం డక్ సేవకులు జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్, న్యాయ సలహాదారుడు నాగేంద్ర మాట్లాడుతు చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్చంధంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పయి సకాలంలో రక్తం దొరకక ప్రానాలు కోల్పోతున్నారని వారు తెలిపారు. మానవ సేవలో భాగంగా పోస్టల్ ఉద్యోగల ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామని దాదాపు 50 మందికి పైగా దాతలు రక్తం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు పత్తికొండ ఎస్.పి. నాగరాజ్, రంగన్న, బాస్కర్‌రెడ్డి, సుధాకర్, బీపిఎంలు డక్ సేవకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా తుగ్గలి నాగేంద్ర ఎన్నికపై హర్షం

**ఆస్పరి, డిసెంబరు 14, ప్రభాతవార్త:**



మాజీ శాలివాహాన సంఘం చైర్మన్ తుగ్గలి నాగేం ద్ర ను జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా ఎంపిక చేయడం పట్ల బీసీ సంఘం మండల కన్వీనర్ ఉరుకుంద, శంకరబండ నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపిలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కకరికి పదవులు కట్టబెడుతన్నారని, ఇందుకు నిదర్శనం తుగ్గలి నాగేంద్రకు పదవి రావడమేనని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత బీసిలకు పదవులు ఇస్తు బీసిలకు తగిన న్యాయం చేస్తున్నారన్నారు. మునుముందు కూడా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని వారు తెలిపారు. సమావేశంలో చంద్ర, నారాయణ పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ క్రీడా పోటీలతో విద్యార్థులు జాతియ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు

**ఆదోని, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నిర్వహించే రోటరీ క్లబ్ క్రీడా పోటీల స్ఫూర్తితో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని కాబోయే రోటరీ డిస్టిక్ గవర్నర్ త్రివిక్రమ్ జోషి 2027 పేర్కొన్నారు. ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ జనరేషన్ ఆక్టివిటీస్ 2025 26 యాన్యువల్ జోనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి రోటరీ క్లబ్ అఫ్ కమింగ్ డిస్టిక్ గవర్నర్ త్రివిక్రమ్ జోషి, డిఇఒ రాజేంద్రప్రసాద్, లెక్చరర్ కళ్యాణ్ కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల, సెక్రటరీ మేఘనాథ్ రెడ్డి, యూత్ ఆఫీసర్ సాబీర్, వికాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడా పోటీలు ప్రారంభానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల, సెక్రటరీ మేఘనాథ్ రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు కాగడ ను చేత పట్టుకుని గ్రౌండ్లో తిరిగి ఆటల పోటీలను ప్రారంభించారు. ఆటల పోటీల్లో 60 స్కూళ్ల నుండి దాదాపు 3500 మంది




పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగు తీసేందుకు క్రీడ పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు మానసికంగా చాలా దృఢంగా ఉంటారని కొనియాడారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఫుట్బాల్, త్రో బాల్, కబడ్డీ, డాడ్జ్ బాల్, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్, కోకో, టెన్నికాయిట్ ఆటల పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కప్పులతోపాటు సర్టిఫికెట్ అందజేశారు. క్రీడా పోటీలు సజావుగా సాగేందుకు 60 మంది వ్యాయామ ఉపాధ్యాయుల సహకారం యనలేనిదని, పీఈటీలను ఘనంగా సన్మానించారు. క్రీడా పోటీలు పాల్గొనందుకు వచ్చిన విద్యార్థి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుడు సునీల్ రెడ్డి అధ్యక్షతన భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ట్రెజరర్ షణ్ముఖ, సభ్యులు శ్రీధర్ రెడ్డి, జీవన్ సింగ్, అన్న విట్టా మురళీధర్, సోమశేఖర్ రెడ్డి, భరత్ షా, ప్రశాంత్ గాంధీ, సుబ్బయ్య, వీరేష్ స్వామి, పద్మనాభయ్య శెట్టి, సందీప్ రెడ్డి, శేషయ్య, శివరాం, హుస్సేన్ భాష, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులను ఆదుకుంటాం..!

**: ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు.**

**కర్నూలు సిటీ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా గూడూరు మండలం పెంచకలపాడు గ్రామ సమీపంలో శనివారం లారీ ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలు పోస్టు మార్టం చేయించిన ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు డైరెక్టర్ మద్దిలేటి కాపరులకు భరోసా ఇచ్చారు. ఈ విషయంపై నాగులాపురం ఎస్ ఐ కి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## చికిత్స పొందుతూ మహిళ ' మృతి '

**దేవనకొండ, డిసెంబరు 14, ప్రభాతవార్త;** మండలంలోని కరివేముల – తెర్నెకల్ గ్రామాల రహదారి మధ్యలో మోటార్ సైకిల్‌పై కిందపడిన చిట్టెమ్మ(52) అనే మహిళ తీవ్ర గాయాలకు గురై చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 11వ తేదీన కర్నూలు సమీపంలోని పందిపాడు గ్రామంలో ఉండే బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి తెర్నెకల్ స్వగ్రామానికి రత్నాచారి అనే వ్యక్తి మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా వాహనదారుడు అతి జాగ్రత్తగా వేగంతో వెళుతూ ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి మోటార్ సైకిల్ అదుపు తప్పి కింద పడిపోయింది. దీంతో తీవ్ర గాయాలకు గురైన మృతురాలు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతిచెందింది. మృతురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

## లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు14, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.



## ఎంపీపీ నిధుల ద్వారా బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజ

**దేవనకొండ, డిసెంబరు 14, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో బీసీ కాలనీలో సోమిరెడ్డిదొడ్డిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా దేవనకొండ మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మీదేవమ్మ, మాజీ కేడీసీసీ డైరెక్టర్ లుముంబా, తెర్నెకల్ గ్రామ సర్పంచ్‌మొగతాల్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. ప్రజల అవసరం నిమిత్తం మండల నిధుల ద్వారా రూ.6 లక్షలు కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. ఎంపీటీసీ నామాల శ్రీను, మాజీ ఎంపీటీసీ చాప ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ భర్త బెల్లి ఈరన్న, వార్డు మెంబర్లు తలారి దొడ్డప్ప, చాకలి సువర్ణ భర్త చాకలి బడేసాబ్, వైసీపీ నాయకులు డబుల్ మాబు, సత్యన్న, పెద్దయ్య, సూరన్న, వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ ప్రెసిడెంట్ పులినరేష్, కాలనీవాసులు పాల్గొన్నారు. రోడ్డు వేసినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.



## ఇచ్చిన హామిని అమలు చేయాలని సైకిల్‌యాత్ర

**నంద్యాల హస్పిటల్, డిసెంబరు 14, ప్రభాతవార్తః** మంత్రి నారా లోకేష్ అర్బన్ ఈ–సేవా (మీసేవా) ఉద్యోగులకు ఇచ్చిన హామిని అమలు చేయాలని ఏపీ ఈ–సేవా ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గత వారం రోజు నుండి చేపట్టిన సైకిల్‌యాత్ర చిలకలూరు పేటకు చేరుకుంది. ఈయాత్ర అమరావతి వరకు సాగుతుందన్నారు. అర్బన్ ఈ–సేవా (మీ) ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌రావు చేపట్టిన సైకిల్‌యాత్రకు సంఘీభావంగా ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల అర్బన్ ఈ–సేవా (మీసేవా) ఉద్యోగులు ఎస్ చెన్నయ్య, ఎం కోటేశ్వర్‌రావు, గాజుల శ్రీధర్, బి దివాకర్, ఎస్ జ్ఞానభరణం, బెల్లం హాబిబ్ బాష, ఎం రవికుమార్‌లు సంఘీభావం ప్రకటించి సైకిల్‌యాత్ర యాత్ర విజయవంతం కావాలని కోరారు. గత వైసీపీ పాలనలో ఉద్యోగాలు కోల్పోయి నానా అవస్థలు పడుతున్న సమయంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన ప్రభుత్వం రాగానే మీకు న్యాయం చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగాలు కోల్పోయి కుటుంబ పోషణ లేక అత్యంత దుర్భర పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా చేసిన అన్యాయాన్ని సవరించి మా 607 మందికి ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లా ఈ–సేవా ఉద్యోగులు పాల్గొన్నారు.



## యువకుడు అదృశ్యం - కేసు చేధించిన పోలీసులు

**కొత్తపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండల పరిధిలోని గువ్వలకుంట గ్రామంలో 2021 సంవత్సరంలో యువకుడి అదృశ్యం కేసును పోలీసులు చేధించారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి ఎస్ఐ జయశేఖర్ ఆధ్వర్యంలో ఆ యువకున్ని తల్లికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గువ్వలకుంట గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే యువకుడు అప్పులపాలై హైదరాబాద్ వెళ్లి ఏదైనా ఉద్యోగం చేసి అప్పులు తీర్చుతానని ఇంట్లో నుంచి 2021 నవంబరు 21న వెళ్లాడు. ఆ రోజు నుంచి తమ కుమారుడి అచూకి లేదని తల్లి రవణమ్మ ఇచ్చిన ఫిర్యాదుచేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆయువకుని అచూకి హైదరాబాద్ నగరంలోగుర్తించి పోలీసులు క్షేమంగా తల్లివద్దకు చేర్చారు.



## నిత్యన్నదాన వితరణ పథకంనకు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు14, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు గుంటూరు వాస్తవ్యులు జి.నాగేశ్వరరావు అనుదాత రూ.1,00,116/–ల విరాళమును పర్య వేక్షకురాలు పి.దేవికకు అందజేసారు. దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టిబోట్ల భరధ్వజశర్మ పాల్గొన్నారు.



## చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలి

**: డాక్టర్. శంకర్ శర్మ**

**కర్నూలు సిటీ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** కర్నూలు లోని గురుదత్త పాలీక్లినిక్ లో డాక్టర్. శంకర్ శర్మ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు స్వెటర్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ఈసంవత్సరం చలితీవ్రత ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వృద్ధులను ఆదరించాల్సిన భాధ్యత అందరిపైన ఉందని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. ధనవంతులు పేదవారికి తగిన సహాయం చేయాలని కోరారు. వృద్ధులను సంరక్షించే భాధ్యత ప్రభుత్వంతో పాటు ధనవంతులు కుడా సహాయం చేయాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు.



## సోమవారం మండలస్థాయి ప్రజాసమస్యల పరిష్కారవేదిక

**– తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి**

**ఆళ్లగడ్డ, డిసెంబరు 14, ప్రభాతవార్త.ః** ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల సౌలభ్యం కోసం ప్రతి సోమవారం మండలస్థాయి అధికారులతో ప్రజాసమస్యల పరిష్కారవేదిక నిర్వహిస్తామని మీ సమస్యలను తీర్చేబాధ్యత నాదని ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ జ్యోతిరత్న కుమారి అన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ఇకపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల వద్దకు జిల్లా కేంద్రానికి వెళ్లవలసిన అవసరం లేదన్నారు. ప్రజల సౌలభ్యం కోసం మండల తహశీల్దార్ కార్యాలయంలోనే మండలస్థాయి అధికారులతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటామన్నారు. ప్రజలు మీ సమస్యలు అర్జీల రూపంలో మండల కార్యాలయంలోని అధికారులకు నేరుగా సమర్పించి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.



## గోవర్ధనగిరిలో హిందు సమ్మేళనం

**– ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు..**

**వెల్దుర్తి ,డిసెంబర్ 14, ప్రభాతవార్త :** మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆదివారం ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమరసత సేవా ఫౌండేషన్ కర్నూలు జిల్లా ధర్మప్రచారక్ నాగేంద్ర, మహిళావక్త శ్రీమతి క్రిష్ణవేణి ఆరోగ్య భారతి జిల్లా కార్యదర్శి సుబ్బలక్ష్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్ర, వక్తలు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలలో సాధించిన విజయాలు, గోమాత కోసం తిరుమల తిరుపతి దేవస్థానం రెండు సాధించిన విజయాలు అన్నారు. అయోధ్య రామమందిరం కోసం చేసినటువంటి కృషి హిందూ సమాజాన్ని చైతన్యపరిచే దశలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ సేవలు అమోఘమన్నారు. స్వదేశీ వస్తువులను వాడాలన్నారు. మతం మారిన వారిని వెనక్కు తీసుకొని వచ్చి హిందూ సమాజాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## అహోబిలంలో కళ్యాణమండపం కాంపౌండ్‌వాల్‌కు భూమి పూజ



**ఆళ్లగడ్డ, డిసెంబరు 14, ప్రభాతివార్తః** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ కళ్యాణ మండపం కొరకు సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా కాంపౌండ్‌వాల్‌కు భూమిపూజ చేశారు. శ్రీకృష్ణదేవరాయ కాపుబలిజ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండప అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు శ్రీకృష్ణదేవరాయ కాపుబలిజ సంఘం తరుపున కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసేటి నాగిరెడ్డి, కోట్కూరు తిరుపాలు, పత్తి సూర్యనారాయణ, గూడూరు సంజీవరాయుడు, యామ గుర్రప్ప, కొల్లం పుల్లయ్య, సిద్ది సత్యం, కొండపేట వీరయ్య, మైలేరి మల్లయ్య, పత్తి బ్రహ్మయ్య, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దూలం మెగా చైతన్య, బండి రామచంద్రుడు, డ్రైవర్ చిన్న నరసింహుడు, హరికృష్ణ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి ఆదోని జిల్లాతోనే సాధ్యం

**– ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం అమరేష్**

**మంత్రాలయం, డిసెంబరు 14, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి ఆదోని జిల్లాతోనే సాధ్య పడుతుందని ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ మరియు బీఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్ అన్నారు. ఆదివారం మంత్రాలయంలో మూడో రోజుల కొనసాగుతున్న దీక్షల్లో బూదూరు, చిలకలడోన గ్రామస్తులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రిలే దీక్షల్లో బూదూరు, చిలకలడోన గ్రామానికి చెందిన ప్రజలు జయన్న, సంసోన్, బుదుమయ్య, చిన్నన్న, రంగయ్య, ఏసేపు, లక్ష్మన్న, బోయ విజయుడు, బోయ వీరేష్, బోయ మల్లేష్, బోయ నాగరాజు, బోయ రామంజి, దేవదానంలు కూర్చున్నారు. ఈ సందర్భంగా అమరేష్ మాట్లాడుతూ రోజురోజుకు ప్రజాస్పందన పెరుగుతుందన్నారు. ప్రతిఒక్క వార్డులో ప్రతి ఒక్క గ్రామంలో అందరూ ముక్తకంఠంతో ఆదోని జిల్లా సాధించేంతవరకు పోరాటాలు ఆగవని తెలియజేశరన్నారు. రాజకీయ పాలకులు ఆదోని జిల్లాగా సాధించకపోతే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి సంఘీభావంగా బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ మంచాల లక్ష్మీనారాయణ, జిల్లాధ్యక్షులు గుడిపి సామేల్, దళిత సీనియర్ నాయకులు రాంపోగు సుందర్‌రాజు, గేడుకల్ గ్రామ నాయకులు నాగరాజులు, బహుజన సమైక్య సమితి నాయకులు ప్రసన్నకుమార్, రాజేష్, కాలేబు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి మాల ఉసేని, బీసీ సంఘం నాయకులు దేవేంద్ర, విద్యార్థి సంఘం నాయకుడు మోహన్ తదితర సంఘాలు మద్దతుగా సంఘీభావం తెలిపారు.

## జవహర్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్

**కర్నూలు విద్య, డిసెంబరు 14, ప్రభాతవార్త. ః** క్లస్టర్ యూనివర్శిటి ఆధ్వర్యంలోని కెవిఆర్ మహిళా కళాశాల కర్నూలు నందు ఈనెల 16న ఉదయం 10 గంటలకు జవహర్ నాలెడ్జి సెంటర్ (జెకెసి) ఆధ్వర్యంలో ఐఎల్ఎం సంస్థ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఏదైనా డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. అసక్తి గల విద్యార్థులు ఈనెల 16న మంగళవారం రెస్యూమ్ తీసుకొని హాజరు కావలెను. కెవిఆర్ కళాశాలలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్ నందు పాల్గొనాల్సిందిగా క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి, జేకేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎం బాష తెలియజేశారు.

## టిడిపి పార్టీలో ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యం..!

**: కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు కృషి : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయం మండల అధ్యక్షుడు రవీంద్రబాబు మండల ప్రధాన కార్యదర్శి షేక్ నబి**





**ఆత్మకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కమిటీలను నియమించి ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే నాయకత్వం ఉన్న నాయకులకు మంచి అవకాశాన్ని రాజకీయంగా కల్పించింది ఈ నేపథ్యంలోనే గత మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన టిడిపి మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన శిక్షణ తరగతులకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో టిడిపి ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవీంద్రబాబు మండల ప్రధాన కార్యదర్శి షేక్ నబిలు హాజరయ్యారు ఈ శిక్షణ తరగతుల్లో ప్రజలకు అండగా నిలిచి సమస్యలపై అధికారుల దగ్గరికి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించే విధంగా అధికారులతో కలిసి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సమన్వయంతో పని చేయాలని పార్టీ ఆదేశాలు తెలిపినట్లు సమాచారం ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గం లో ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధి విద్య వైద్యం తోపాటు పలు రకాల సేవలు అందించే విధంగా టిడిపి నాయకత్వం ముందుకు వెళ్లాలి నియోజకవర్గ శాసనసభ్యులతో కలిసిమెలిసి ఉండి ప్రజా సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే విధంగా రాజకీయం కొనసాగించే విధంగా చొరవ తీసుకుంటున్నారు ప్రస్తుతం తెలుగుదేశం రాజకీయాలలో యువతకు ప్రోత్సాహం అందించి శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఉంటూ రాజకీయాలు చేయాలని పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించుకుంటామని చెప్పిన మాట తెలుగుదేశం పార్టీ నేతలు నిజం చేశారు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో టిడిపి జెండా పట్టి నేడు మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రాజకీయాలు చేయడం జరుగుతుంది మాకు తెలుగుదేశం పార్టీ కమిటీలలో అవకాశం కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి రుణపడి ఉంటామని మండల అధ్యక్షుడు రవీంద్రబాబు ప్రధాన కార్యదర్శి షేక్ నబి అన్నారు.

## గ్రంథాలయ స్థల కబ్జాపై కలిసి కట్టుగా పోరాటం సాగిద్దాం

**– అఖిల పక్షం పిలుపు**

**కోడుమూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త ః** స్థానిక గ్రంథాలయ స్థల కబ్జాపై ఐక్యమత్యంగా పోరాటం సాగిద్దామని కోడుమూరు పట్టణ అఖిలపక్ష పార్టీలకు సంబంధించిన ప్రతినిధులంతా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక యూత్ రిక్రియేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక కోడుమూరు గ్రామాభివృద్ధి కమిటి సభ్యులతో పాటు తెలుగుదేశం, బిజెపి, వైసీపీ, ఆర్ఎస్ఎస్, ఎమ్మార్పీఎస్, చేనేత కార్మిక సంఘాల నాయకులు అంతా కబ్జా స్థలంపై ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిల పక్ష నాయకులంతా పట్టణంలో కబ్జాదారుడు ఫేక పట్టాను చూపించి పది మందికి ఉపయోగపడే గ్రంథాలయ స్థలంను కబ్జాచేసిన విషయంపై కలిసికట్టుగా ఉద్యమిస్తే తప్ప సమస్యను పరిష్కరించుకోలేమన్నారు. విజ్ఞానం అందించే స్థలంను కబ్జాచేసి కట్టాడాలకు ప్రయత్నించినా స్థానిక పంచాయతీ పాలక వర్గం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే ఈ విషయంపై మొదటగా స్పందనలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవంతో పాటు స్థానిక రెవెన్యూ అధికారులకు దృష్టికి తీసుకపోవాలన్నారు. మరి కొంత మంది జిల్లా కెడిసిసి అధ్యక్షులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకుపోదామని కూడా నాయకులు సమీక్షించారు. అంతే గాక కొత్తగా ఎంపికైన జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్రను కలుసుకొని కబ్జాకు గురైన స్థలం గురించి తెలిజేయాలని కూడా చర్చించుకున్నారు. మొత్తం మీద గ్రంథాలయ స్థలం కబ్జాను అడ్డుకునేందు ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అఖిల పక్ష నాయకులు ఎ.వెంకట్రామిరెడ్డి, డాక్టర్ షాకీర్, బి.రాముడు, కందనోలు క్రిష్ణయ్య, జయ్యన్న, నర్రానాగేశ్వరరావు, లాయర్ ప్రభాకర్, బలరాం, ఇ.రవీంద్రగౌడ్, మహేష్ నాయుడు, సురేంద్ర, దయాకర్, పెనుమాడ రమేష్, ముస్తాఫా, గఫూర్ మియ్యా, హనుమంతప్ప, విఠల్, ఏకాంబరం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

**– జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి నక్కిలెనిన్ డిమాండ్**

**కోడుమూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త ః** జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జిల్లా సిపిఐ సహాయకార్యదర్శి నక్కిలెనిన్ అన్నారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సిపిఐ పార్టీ విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. అంతే గాక నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణ ప్రజలకు శాశ్వత మంచి నీటిని అందించడంలో కూటమి ప్రభుత్వ పాలకులు విఫలమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం, అమరావతి పేరుతో రాష్ట్రంలో వెనుకబాటులో ఉన్న కర్నూలు జిల్లాను అభివృద్ధిని పర్చడం లేదని విమర్శించారు. కనీసం కర్నూలు, నుంచి కోడుమూరు ప్రధాన రహదారికి ఫోర్ లైన్ రహదారికి కూడా మోక్షం కల్గించడం లేదన్నారు. అందుకే కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై త్వరలో సిపిఐ పార్టీ దశల వారి పోరాటాలకు సిద్ధం అవుతోందన్నారు. ఈ నెల 25వ తేదిన జరిగే సిపిఐ పార్టీ వార్సికోత్సవ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ పార్టీ నాయకులు బి.రాజు, శేషుకుమార్, ఎం.రాముడు, మాధవస్వామి, దూళ్ల భాస్కర్, శ్రీరాములు, రంగస్వామి, అల్తాఫ్, సుంకన్న, విశ్వనాథ్, కుళాయి రాముడు, మహిళా నాయకురాలు సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలను ఐకమత్యంతో బహిష్కరిస్తాం..!

**: మీనాక్షి నాయుడుకి వినతి**

**ఆదోని, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**



ఆదోని మండలంలో నూతనంగా ప్రతిపాదిత పెద్ద హరివనం మండలం ఏర్పాటు నేపథ్యంలో, ఆదోని మండలానికి చెందిన 16 గ్రామాలను పెద్ద హరివాణం మండలంలో చేర్చాలనే ప్రతిపాదనపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తుది నిర్ణయం తీసుకుంటే, స్థానిక సంస్థలైన సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎన్నికలను ఐకమత్యంతో బహిష్కరిస్తామని 16 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు వారు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుని కలిసి సమావేశమై, పెద్ద హరివాణం మండలంలో 16 గ్రామాలను చేర్చవద్దని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా నిర్ణయం తీసుకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించడమే తమ తదుపరి కార్యాచరణగా ఉంటుందని సమావేశంలో మీనాక్షి నాయుడు స్పష్టంగా తెలియజేశారు.

# స్వచ్ఛ నగర సాకారానికి.. కీలక అడుగులు..!

**: మంత్రి, ఎమ్మెల్యేల చొరవతో 27 జెసిబిలు .. : నగరపాలక సంస్థ కమిషనర్**





**కర్నూలు డిసెంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలును స్వచ్ఛ నగరంగా సాకారం చేయాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ కీలక చర్యలు చేపడుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగర పరిధిలోని ఖాళీ స్థలాల్లో విస్తరించిన పిచ్చి మొక్కల తొలగింపునకు 27 జెసిబిలతో స్పెషల్ డ్రైవ్‌ను కమిషనర్ ప్రారంభించారు. నగరంలోని ఐదు రహదారుల కూడలి సమీపంలోని పాత ఎస్పీ బంగ్లా వద్ద జెండా ఊపి ఈ స్పెషల్ డ్రైవ్‌కు కమిషనర్ శ్రీకారం చుట్టారు. అనంతరం బుధవారపేట స్మశాన వాటిక పక్కన, కొత్తపేట ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో విపరీతంగా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపును పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల వల్ల పాములు, తేళ్లు, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతున్నాయని, పందులు ఆవాసంగా మార్చుకుని పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు వివరించారు. నగర శుభ్రత, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తప్పనిసరిగా అమలు చేస్తున్నామని తెలిపారు. విస్తరిత ప్రాంతాల్లో ఖాళీ స్థలాల సమస్య అధికంగా ఉండటంతో ఆయా డివిజన్లకు అవసరమైన మేర జెసిబిలను కేటాయించి, ఒకేసారి శుభ్రత పనులు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిల చొరవతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి 27 జెసిబిలను అందించడం అభినందనీయమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ నగర లక్ష్యం సాధ్యమవుతుందని, శుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి నగరపాలక సంస్థకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఖాళీ స్థలాల యజమానులు స్వచ్ఛందంగా శుభ్రత పాటించకపోతే నగరపాలక సంస్థ చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తుందని, జరిమానా చెల్లించిన తర్వాతనే సంబంధిత భవన నిర్మాణ అనుమతులు, వీఎల్‌టీ, ఆస్తి పన్ను ప్రక్రియలు చేపడతామని కమిషనర్ స్పష్టం చేశారు. అప్పటివరకు ఆ స్థలాలను కార్పొరేషన్ కార్యకలాపాలకు వినియోగించుకుం టామని వెల్లడించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లీకేజిని అరికట్టడానికి ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తాం

**– మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

**అవుకు రూరల్, డిసెంబరు 14, ప్రభాతవార్త.ః**

అవుకు రిజర్వాయర్ లీకేజీని అరికట్ట డానికి ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఖర్చుచేయడానికి సిద్ధంగా ఉందని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే దాదాపు కోటి రూపాయలు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించామని రాబోయే 15, 20 రోజుల్లో ఈపనులు పూర్తిచేస్తాం. లీకేజీలను పూర్తిస్థాయిలో గుర్తించేందుకు నీటిలోపల ఇద్దరు నిపుణులుపనిచేస్తు వాటిని గుర్తించి లీకేజీలు నిర్ధారణ అయిన తరువాత కాంక్రీట్‌తో ఫీల్‌చేస్తు న్నారు. గత 15 ఏళ్లుగా చిన్న చిన్న లీకేజీలు ఉన్నమాట వాస్తవం. నాడు ఈలీజీకేజిలపై దృష్టిపెట్టకపోవడం వల్ల నేడు ప్రమాదకరంగా మారినపరిస్థితి అన్నారు. దీంతో భారీ ప్రమాదం పొంచి ఉందని ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు.ఇదిప్రజల భద్రతకు సంధించిన అంశం. లీకేజీలను పూర్తిస్థాయి అరికడ తాం ప్రజలు అందోళన చెందాల్సిన అవసరం ఎంతమాత్రం లేదన్నారు. ఇంకా వేరే లీకేజీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో కూడ పరిశీలిస్తున్నాం. రిజర్వాయర్ కట్ట కూడ కొద్దిగా కుంగిన నేపథ్యంలో నెలాఖరులోపు బలోపేతం చేస్తామన్నారు. ఈలీకేజిలను అశ్రద్ద చేయకూడదని ఇప్పటికే నేను రెండుసార్లు స్వయంగా వచ్చి పర్యవేక్షించినట్లు తెలిపారు. ఏపీ టూరిజం శాఖ ఆధ్వర్యంలో అవుకు రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. గతంలో అవుకు రిజర్వాయర్‌లో బోటు ప్రమాదం వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈప్రాంతం నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవం.



## నేడు ప్రజా సమస్యల పరిష్కారవేదిక

**నంద్యాల, డిసెంబరు 14, ప్రభాతవార్త, ప్రతినిధిః**



నేడు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదివారం తెలిపారు. ప్రజలు తమ ఆర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా అన్‌లైన్ మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ ద్వారా సమర్పించవచ్చన్నార. ఆర్జీ పరిష్కారస్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో లేదా టోల్‌ఫ్రీ నం.1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఆర్జీదారులు మొదట తమ మండలం, లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు ఆర్జీలు ఇవ్వాలని అక్కడ పరిష్కారం కానీ సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 గంటలకు జరిగే ఈకార్యక్రమానికి జిల్లా అధికారులందరు తప్పక హాజరు కావాలన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసి సమస్యను వివరించిన ఏఎంసి చైర్మన్లు



**నందికొట్కూరు,డిసెంబరు 14,ప్రభాతవార్త:**

రాష్ట్ర రోడ్లు భవవనాల శాఖ మంత్రి బీ.సి.జనార్ధన్‌రెడ్డిని నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, నంద్యాల హరిబాబు, పాణ్యం కృష్ణయాదవ్ ఆదివారం కలిసి నియోజకవర్గాల్లో రైతుల సంక్షేమము, మరియు వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి సంభంధించిన కీలక అంశాలపై మం త్రితో చర్చించినట్లు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగాని ్ని బలోపితం చేయడానికి మా సమిష్టి నిబద్ధతను తెలిపామని, అలాగే సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించడానికి మంత్రి మద్దతు కోరగా ఆయన అన్ని సమస్యలు విని సానుకూలంగా స్పంధించారని చైర్మన్ తెలిపారు.

## శ్రీశైల మల్లన్న భక్తులకు నాణ్యమైన కొబ్బరికాయలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు14, ప్రభాతవార్త**



శ్రీశైల మల్లన్న భక్తులకు నాణ్యమైన కొబ్బరికాయలను విక్రయిస్తుడడంతో భక్తులు దేవస్థానం సేవలను కొనియాడు తున్నారు.మల్లన్న చెంత కొబ్బ రికాయను కొట్టి తాము కొరుకున్న కోరికలు తీర్చుకుంటు మురిసి పోతున్నారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి దర్శనార్థం తరలివచ్చే భక్తులకు అనువైన రీతిలో దేవస్థానం కొబ్బరికాయలను అందుబాటులో ఉంచింది.శ్రీస్వామిఅమ్మవార్లకు మొక్కులు తీర్చుకునే ప్రతి భక్తుడు కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకోవడం అనవాయితీ.దేవస్థానం భక్తుడికి అందించే కొబ్బరికాయ బయట ప్రవేటు వ్యాపారులు అందించే ధర కన్న తక్కువ ధరతో భక్తుడికి అందించడం పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భక్తుడికి దేవస్థానం సైజుకలిగిన కొబ్బరికాయలను గుత్తేదారుని నుండి సరఫరా చేయడంపై సంతోషంను వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన కొబ్బరికాయను భక్తుడికి విక్రయించడం ఆనందం కలుగుతుందని భక్తులు పేర్కొంటున్నారు.

## ఉరివేసుకొని మహిళ మృతి

**రుద్రవరం, డిసెంబరు 14, ప్రభాతవార్తః**

మండలంలోని తువ్వపల్లె గ్రామానికి చెందిన వరాలు (44) అనే వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ బాలన్న తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కుటుంబ సమస్యల కారణంగా ఇంటిలో ఏవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నట్లు మృతురాలు తల్లి లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త వెంకటచంద్రుడు, ఇద్దరు కుమారులున్నారన్నారు.



# ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రిపూట అందుబాటులో లేని వైద్యులు

**- అత్యసర చికిత్సలు అందక విలవిల లాడుతున్న రోగులు**
**- రాత్రి అయిందంటే నర్సులు, శానిటేషన్ సిబ్బందే గతి**



**ఆలూరు,డిసెంబరు 14,ప్రభాతవార్త:** నియోజకవర్గం కేంద్రమైన ఆలూరు ప్రభుత్వ వైద్యశాలలో రాత్రుల యందు విధులు నిర్వర్తించాల్సిన డాక్టర్లు అందుబాటులో ఉండక పోవడంతో అత్యవసర చికిత్సల కోసం వచ్చే రోగుల భాధలు వర్ణణాతీం. రాత్రి అయిందంటే అక్కడ నర్సులు, శానిటేషన్ సిబ్బందే వైద్యం అంధించడం విశేషం. రాత్రి డ్యూటి చేయాల్సిన డాక్టర్ బళ్ళారి నుండి విధులకు హాజరు అవుతుండడంతో రాత్రి సమయంలో విధులలో ఉన్నట్లు సంతకం చేసి సాయంత్రమే వెళ్ళి పోతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. శనివారం రాత్రి హొత్తిబెళగల్ గ్రామానికి చెందిన వీరేంద్ర అనే యువకుడు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురి అయ్యాడు. దీంతో రాత్రి ఎనిమిద గంటల సమయంలో ఆలూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. అక్కడే విధులలో ఉన్న నర్సులు, శానిటేషన్ సిబ్బంది ఇది సీరియస్ కేస్ ఇక్కడ డాక్టర్లు లేరు ప్రైవేట్ వైద్యశాలకు వెళ్ళాలని సూచించారు. దీంతో వారి ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే ఉన్న చికిత్స కోసం ప్రైవేట్ వైద్యశాలను ఆశ్రయించారు. నియోజకవర్గం కేంద్రంలో ఉన్న వైద్యశాలలో డాక్టరు లేక పోవడం దారుణమని, ప్రభుత్వం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్యం అంధించాలని స్పష్టమైన ఆదేశాలిస్తున్న విధులలో ఉండాల్సిన డాక్టర్లు రాత్రుల యందు అందుబాటులో లేక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే రాష్ట్ర బాడర్‌లో ఈ ఆసుపత్రికి ఎక్కువగా పేదలుచ మధ్య తరగతి వారు అధికంగా చికిత్స కోసం ఇక్కడికి వస్తారు. అయితే డాక్టర్లు అందుబాటులో ఉండడక పోవడంతో వారి భాధలు వర్ణణాతీతం. ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్న సంభధింత జిల్లా ఉన్నతాధికారులు స్పంధించడం లేదని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్

**– సరైన ధృవపత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లు, 22 క్వాటర్ బాటిళ్ల స్వాధీనం**

**నంద్యాల, డిసెంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధిః**



నంద్యాల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్‌షోరాన్ అదేశాల మేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో గడివేముల పోలీస స్టేషన్‌పరిధిలోని సమస్యాత్మక గ్రామం అయిన పెసరవాయి నందు మహానంది పోలీస్‌స్టేషన్‌లోని తిమ్మాపురం నందు, ఆత్మకూరు సబ్‌డివిజన్ వెలుగోడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంతకందాల గ్రామం నందు అయా పోలీస్‌స్టేషన్ అధికారులు వారి సిబ్బంది తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ అపరేషన్లు నిర్వహించారు. ఈఅపరేషన్‌లో సరైన ధృవపత్రాలు లేని 15 మోటార్ సైకిళ్ళను, 22 క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈసందర భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిపై నిఘా కొరకు ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం ప్రతిచోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘీక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చనే లక్ష్యంతో ఈసోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు సైబర్ క్రైం నేరాలు, రోడ్డు ప్రమాదాలు చిన్నారులపై జరిగే నేరాలు బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యత మొదలైన వాటిపై అవగాహన కల్పించడంతో పాటు పోలీస్‌వారి తక్షణ సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్‌చేసి పోలీసు సహాయం పొందవచ్చన్నారు.

# ఆదోని జిల్లా ఏర్పాటు కోసం.. పోరాటం సాగించండి

**- జిల్లా ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా కదలిరండి..: ఆదోని జిల్లా సమితి జేపీసీ పిలుపు**



**హొళగుంద, డిసెంబరు 14, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి ప్రజలు కదలిరావాలని ఆదోని జిల్లా సాధన ఐక్య వేదిక సమితి జేఏసీ కన్వీనర్ నూర్ అహ్మద్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక బస్టాండులో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది రాజకీయ నాయకుల కుట్రలు, కుతంత్రాలకు ఆదోని జిల్లా ఏర్పాటు వెనకబడిపోయిందని మండిపడ్డారు. ఆదోని జిల్లా కోసం ప్రతి ఒక్కరూ కదలిరావాలని, ఆదోని జిల్లా అయితే ఇక్కడి ప్రాంత ప్రజలకు అన్ని రకాలుగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఆదోని జిల్లా అయితే విద్య, వైద్యం, ఉపాధి తదితర రంగాల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న కర్నూలుకు వెళ్లాలంటే మండల కేంద్రం నుంచి 140 కి.మీ. అవుతుందని, అదే ఆదోని జిల్లా ఏర్పడితే 30 కిలో మీటర్ల మేర అన్ని వసతులు సమకూరతాయన్నారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ కదలివచ్చి ఆదోని జిల్లా ఏర్పాటు జరిగే వరకూ పోరాటాల్లో తమవంతుగా పాల్గొని ప్రతిరోజూ జిల్లా అధిఆరులకు జిల్లా ఏర్పాటుపై తమవంతుగా వినతులు నిరాహార దీక్షలు పోరాటాలు జరిపి జిల్లా ఏర్పాటుపై నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా పోరాట సమితి జేఏసీ నాయకులు అయ్యాలప్ప, వెంకటేష్ తదితరులతో పాటు మండలంలోని టీడీపీ పార్టీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ నాయకులు మోయిన్, తాహెర్, వైకాపా కన్వీనర్ షఫీవుల్లా, ఎంపీపీ తనయుడు ఈసా, ఎస్డఈపీఐ నాయకులు హమీద్, అబ్దుల్ రహిమాన్, కురువ సంఘం నాయకులు పంపాపతి, సీపీఐఎంఎల్ సవారప్ప, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**– ఆదోని జిల్లా సాధనకు మద్దతు తెలిపిన గజ్జహల్లి గ్రామస్తులు**

**– పెద్దహరివాణం మండలంలో గ్రామాన్ని విలీనం చేయాలని నిరసన**

ఆదోని జిల్లాగా ప్రకటించాలని నిరసన దీక్ష ఆదివారానికి 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గజ్జహల్లి గ్రామ ప్రజలు నిరసనకు ఆదివారం మద్దతు తెలిపారు. కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దహరివాణం మండలంలో గజ్జహల్లి గ్రామాన్ని విలీనం చేయాలంటూ గజ్జహల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆదోనిలో ఆదివారం నిరసన చేశరు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దహరివాణం మండలంలో గజ్జహల్లి గ్రామాన్ని విలీనం చేస్తే బస్సు సౌకర్యం ఉంటుందని, ప్రస్తుతం ఉన్న మండలానికి సామాన్య ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఒంటరి మహిళలు, వృద్ధులు అన్నివర్గాల ఇబ్బందులు పడతారన్నారు. ప్రతినిత్యం వివిధ పనులపై గజ్జహల్లి గ్రామ ప్రజలు ఆదోనికి వెళ్తుంటారని, సామాన్య ప్రజలకు కూడా సజావుగా ఉంటుందన్నారు. రాజకీయ కుట్రతో స్వార్థాల కోసం దళారీ వ్యవస్థ నిలిచిపోతుందన్న ఉద్దేశ్యంతో కొంతమంది వ్యక్తులు విలీనం వద్దంటున్నారన్నారు. విలీనం చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహల్లి గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ భీమలింగ, మహమ్మద్, చాకలి రామలింగ, హరుణ్‌బాషా, రమేష్ ఆచారి, ఆర్‌టీఐ యాక్ట్ అసోసియేషన్ స్టేట్ మెంబర్ వడ్డే విశ్వనాథ రాజు, పూజ రామలింగ, డీసీ బొజ్జన్న, మాజీ డీలర్ రఘు, హొచ్చొల్లి భీమ, రమేష్, గజ్జప్పా ఆచారి, కుమార్‌స్వామి, మల్లేష్, గిరిరాజు, దాసరి రామ, బసప్ప, శివరామ, పోత తదితరులు పాల్గొన్నారు.




## సుల్తానాపురం దత్తత గ్రామంలో అభివృద్ధికి గట్టి అడుగు.

**: టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదికృష్ణమ్మ.**



**ఆదోని డిసెంబర్ 14 ప్రభాతవార్త :** ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఆదోని నియోజకవర్గం సుల్తానాపురం ఆదివారం అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది. దత్తత తీసుకున్న గ్రామంగా ప్రకటించినప్పటి నుంచే అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదికృష్ణమ్మ గ్రామంలో మట్టి రోడ్డు మరమ్మత్తులు, డ్రైనేజీ పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రారంభించారు. గ్రామంలో కనీస మోలిక వసతులు లేక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నా గత పాలకులు పట్టించుకోలేదని ఈ సందర్భంగా ఆమె తీవ్రంగా విమర్శించారు. "పాలకులు మారినా ప్రజల సమస్యలు మారలేదు. కానీ ఇప్పుడు మాటల పాలన కాదు – పని పాలన ప్రారంభమైంది. దత్తత తీసుకున్న సుల్తానాపురం గ్రామాన్ని అభివృద్ధి మోడల్ గ్రామంగా మార్చడం నా బాధ్యత" అని స్పష్టంగా తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు వీధుల్లోకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించి డ్రైనేజీ పనులను ప్రాధాన్యతగా చేపట్టామని, అలాగే మట్టి రోడ్ల కారణంగా ఎదురవుతున్న రాకపోకల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వెల్లడించారు. గ్రామాభివృద్ధి కాగితాలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి పనులు చేయడమే తన రాజకీయ విధానం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే నాయకురాలిగా తాను ఎప్పటికీ గ్రామ ప్రజల పక్షానే ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు, "ఇంతకాలం మాటలు మాత్రమే విన్నాం.. ఇప్పుడు పనులు చూస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు రాజశేఖర్ లక్ష్మీనారాయణ నాగరాజు భాస్కర్ చంద్ర పాల్గొన్నారు.

## ధాన్యం లారీ బోల్తా

**– తప్పిన ప్రమాదం**



**కొత్తపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్తః** పొలాల్లోలని వరిధాన్యం తెస్తున్న లారీ బోల్తాపడిన సంఘటన కొత్తపల్లి మండల పరిధిలోని గువ్వలకుంట పొలాల్లో శనివారం చీకటి పేడ సమయంలో చోటుచేసుకుంది ఖరీఫ్ సీజన్‌లోపండించిన వరిధాన్యాన్ని రైతుల వద్ద నుండి సుమారు 340 బస్తాల వరిధాన్యం వేసుకొని వస్తుండగా లారీ వెనుక టైరు ఎత్తుగా ఉన్న గుట్టను ఎక్కడంతో అదుపుతప్పి బోల్తాపడింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహారించడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు.

## వాజ్‌పాయ్ విగ్రహాప్రతిష్టకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు

**– కూటమి నాయకులకు, ప్రజలు, మీడియాకు ప్రత్యేక అభినందనలు**

**నంద్యాల, డిసెంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధిః**



భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ విగ్రహ ప్రతిష్టకు సహకరించి ప్రతిఒక్కరికి పేరు పేరున నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ విగ్రహ ప్రతిష్ట విజయవంతం కావడానికి అందరి సహకారంతోనే జరిగిందన్నారు. ఈసందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు మున్సిపల్, రెవిన్యూ, రహదారులు, భవనాలు, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, మీడియా, ప్రజలు, తెలుగుదేశం, బిజెపి,జనసేన, విద్యార్థులు, అభిమానులు, స్నేహితులు అందరి సహకారంతో విజయవంతమయిందన్నారు. రైతు కుటుంబంలో జన్మించి వ్యాపారపరంగా అందరికి పరిచయం అయ్యానన్నారు. అభిరుచి హోటల్ స్థాపించి రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. అభిరుచి అనేది ఇంటిపేరుగా మారిపోయిందన్నారు. వ్యాపారాలు చేస్తు వచ్చిన ఆదాయంలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు చేతనైన సహాయం చేసేవారనా న్నరు. వ్యాపారాలు చేస్తు రాజకీయాల్లో అడుగుపెట్టి బిజెపి పార్టీలో సామన్య కార్యకర్తగా చేరి నంద్యాల బిజెపి అధ్యక్షస్థానానికి చేరుకోవడం మీ అందరి అభిమానం అన్నారు. దేశం గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని వాజ్‌పాయ్ విగ్రహ ప్రతిష్ట నాహాయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నంద్యాల ప్రజలు అనుకుంటే ఏదైన సాధిస్తారని నా విషయంలోనే అర్థమయిందన్నారు. నంద్యాల ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.